| Registration No: | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

E1 – 2025

Subject Code **05**

05

# TELUGU

Time : 3 Hours 00 Minutes] [Total No. of Questions : 46] [Max. Marks : 80

**సూచన** **విభాగము 'ఎ'** నందలి ప్రశ్నలకు మొదటిసారిగా రాసిన సమాధానమును మాత్రమే పరిగణింపబడును.

## విభాగము – 'ఎ'

**I.** ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబును ఎన్నుకొని వ్రాయండి : **(10 × 1 = 10)**

1) శీతార్తుడై యున్న వాడెవడు?

(ఎ) బోయవాడు (బి) మగపావురం

(సి) ఆడపావురం (డి) అగ్నిదేవుడు

2) 'ప్రవరుడు' పాఠ్యభాగ రచయిత ఎవరు?

(ఎ) తిక్కన (బి) ఎఱ్ఱన

(సి) అల్లసాని పెద్దన (డి) నన్నయ

3) 'రఘూద్వహుడు' అనగా ఎవరు?

(ఎ) రావణుడు (బి) శ్రీరాముడు

(సి) లక్ష్మణుడు (డి) భరతుడు

4) శకుంతల భర్త పేరు ఏమిటి?

(ఎ) కణ్వుడు (బి) శకుని

(సి) దుష్యంతుడు (డి) నారదుడు

5) ‘ఎలుకత’ పాఠ్యభాగము ఏ గ్రంథములోనిది?

(ఎ) శ్రీ వేంకటాచల మహాత్యం

(బి) శ్రీనివాస మహాత్యం

(సి) రాఘవేంద్ర మహాత్యం

(డి) నారాయణా మహాత్యం

6) నందనులు అనగా ఎవరు?

(ఎ) కుమార్తెలు

(బి) తాతలు

(సి) తండ్రులు

(డి) కుమారులు

7) పక్షి పేరు ఏమిటి?

(ఎ) కపింజలము

(బి) మార్జాలము

(సి) దీర్ఘదర్శి

(డి) బిడాలము

8) సుదక్షిణా దిలీపులు దేనిని సేవించిరి?

(ఎ) నందినీ ధేనువు

(బి) పులి

(సి) సింహం

(డి) పాము

9) విజయనగర సామ్రాజ్యం ఏర్పాటైన సంవత్సరం ఏది?

(ఎ) 1436 (బి) 1336

(సి) 1550 (డి) 1650

10) 'చీమతల్లి విశ్వాసం' పాఠ్యభాగ రచయిత ఎవరు?

(ఎ) డా॥ పణతుల రామేశం (బి) డా॥ సి.నా.రె.

(సి) డా॥ రావూరి భరద్వాజ (డి) బి.ఆర్. లక్ష్మణరావు

**II. ఈ క్రింది పదాల సహాయంతో ఖాళీలను పూరించండి: (5 × 1 = 5)**

[వ్యాసరాయ, వసంత ఋతువు, ఆర్థిక, శ్రీరాముడు, మంచి హృదయం, శివుడు]

11) అమృత ఫలము అనగా __________

12) పోతన భాగవతాన్ని __________ కి అంకితం ఇచ్చెను.

13) కలకత్తాలో సర్. సి.వి. రామన్ __________ శాఖలో ఉద్యోగంలో చేరారు.

14) కనకదాసు గురువు పేరు __________ .

15) ఆమని పాడేది __________ లో.

**III.** 16) ఈ క్రింది వ్యతిరేక పదములను జతపరచి వ్రాయండి: **(5 × 1 = 5)**

| | |
|---|---|
| a) ప్రేమ | అ) అనారోగ్యం |
| b) స్వార్థం | ఆ) నిరాధారం |
| c) ఆశ | ఇ) ద్వేశం |
| d) ఆధారం | ఈ) నిరాశ |
| e) ఆరోగ్యం | ఉ) నిస్వార్థం |
| | ఊ) అపాయం |

## విభాగము – 'బి'

**IV.** ఈ క్రింది వానిలో ఒకదానికి పద్యంను పూరించండి **(1 × 3 = 3)**

17) శరణము సొచ్చినం దగ .................. గొంకు వోయెడున్

18) కేదరేశు భజించితిన్ ..................... సమస్తావకాశంబులన్

**V.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి భావం వ్రాయండి: **(1 × 3 = 3)**

19) 'వనమున కేల వచ్చితివి వల్లబునిన్ బెడఁబాసి యొంటిగా'?
నని ముని పత్నులెల్ల గుమియై యడుగన్ ధృతిమాలి వారికే
మని వివరింతు నింత విపదంబుధి నేకరణిన్ దరింతునే
యనువున నీ ప్రతిక్షణ మహాయుగముల్ క్రమియింతు లక్ష్మణా?

20) పదములు లేవు నీ మధర భావములన్ గొనియాడ నీదు స
న్మృదు పదజాలమున్ బొగడ మేల్తర భావము లెందులేవు నీ
హృదయమె దోచు నెల్లెడల హెచ్చుగ భాగవతంబునందు నీ
పదముల కంజలించెదను బమ్మెర పోతన భక్తికేతనా!

**VI.** ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వాఖ్యలు వ్రాయండి: **(3 × 3 = 9)**

21) నా యభాగ్యమింతె

22) సూర్యోదయం చంద్రోదయం దేవుని దయ గనరా!

23) శక్తి వంచన లేకుండా గురుభక్తి చూపితివి

24) ఈ పాడు ముఖం వారికేలా చూపించాలో నాకు తెలియడం లేదు.

## విభాగము – 'సి'

**VII.** ఈ క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు వ్రాయండి: **(4 × 4 = 16)**

25) సిద్ధుని వేషమెట్టుండెను?

26) ఎలుకత ఏమని ఎలుక చెప్పింది?

27) వృద్ధ మాతతో అశోకుడు ఏమని పలికెను?

28) పిల్ల చెప్పిన నీతి వాక్యము లేవి?

29) జోగ్ జలపాతాన్ని గూర్చి వివరించండి.

30) ఉగాది అంటే ఏమిటి? అది ఎప్పుడు వస్తుంది?

**VIII.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానిని గూర్చి వ్రాయండి: **(1 × 5 = 5)**

31) ఆత్రేయ రచించిన 'ఎవరు దొంగ?' నాటికలోని ఇతి వృత్తాన్ని వివరించండి.

32) 'ఎవరు దొంగ?' నాటికలో ఇన్‌స్పెక్టరు పాత్ర గురించి వ్రాయండి.

**విభాగము – 'డి'**

**IX.** ఈ క్రింది వానిలో రెండింటిని విడదీసి సంధి పేరు సూత్రం వ్రాయండి **(2 × 2 = 4)**

33) మండలాధిపతి

34) పురుషోత్తమ

35) ఏకైక

36) అత్యధికము.

**X.** ఈ క్రింది వానిలో రెండింటికి సామెతలు వ్రాయండి: **(2 × 2 = 4)**

37) పిట్టకొంచెం కూత ఘనం

38) అడగందే అమ్మయినా పెట్టదు

39) కోటి విద్యలు కూటి కొరకే

40) అగ్నిలో ఆజ్యం పోసినట్లు.

**XI.** ఈ క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో వ్రాయండి: **(1 × 3 = 3)**

41) మిట్టయురమున నిడుయోగ పట్టె మెఱయ.

**XII.** ఈ క్రింది పద్యములోని **అలంకారమును** వివరించండి: **(1 × 3 = 3)**

42) అయ్య నిమిషనది రత్నాకర మునకేగెడు భంగి గదలిపోవుచు నెదురన్.

**XIII.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** సమాధానమును వ్రాయండి: **(1 × 5 = 5)**

43) దీనిని తెలుగునకు అనువదించండి:

Character is the greatest wealth. A pure incorruptable citizen is the greatest asset of our nation. Therefore good character is to be given top priority. Value upon this depends our nation's welfare and its future stability.

లేదా

44) దీనిని సంక్షిప్తీకరించండి:

'చెట్లు కూలుతున్న దృశ్యం' శీర్షిక ఆ ఖండికలోని కవితా శైలి కూడా విలక్షణమైనది. అంతర్వీక్షణ నుంచి సమాజాన్ని దర్శించే వచన కవితా శాఖకి ఈ ఖండిక అధ్యక్షత వహిస్తున్నది. అంతర్వీక్షణలో అజంతా భావుకత బలంగా పలుకుతుంది. సమాజాన్ని దర్శించే విధానంలోనూ కవి సంస్కారంలోని సునిశితత్వం వెల్లడవుతుంది. ఆదర్శాలన్నీ ఆచరణలో కల్లలై పోగ అతడు చాతికిల పడ్డాడు. విఫలమైన ఆదర్శాలే అతన్ని బాధించసాగాయి. అన్ని విషయాన్ని ఆవిష్కరించడంలో 'అజంతా' తన కల్పనా బలంతో దాన్నొక దృశ్యంగా మన కళ్ళ ముందు ఎలా రూపు కట్టిస్తాడో చూడండి. తలక్రిందులైన స్వప్నం మీద శల్యాకారంగా కూర్చున్న కుర్రవాడు, ఆ పాద మస్తకం సూదులతో ముస్తాబై ఉన్నవాడు.

**XIV.** ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసం వ్రాయండి: **(1 × 5 = 5)**

45) ప్రపంచ శాంతి

46) విద్యార్థులకు రాజకీయాలు అవసరమా?